నేడు ఎంఎల్ఎ కిలివేటి కుమార్తె వివాహం

హాజరుకానున్న సిఎం జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - రేణిగుంట :ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం సూళ్లూరుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుమార్తె వివాహానికి నెల్లూరు జిల్లాలో హాజరవుతున్న నేపథ్యంలో అదే రోజు మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయానికి 2.45 గంటలకు చేరుకుని అక్కడి నుండి 2.55 గంటలకు హెలికాప్టర్లో నెల్లూరు జిల్లాకు బయల్దేరి వెళ్లి వివాహ వేడుకలో పాల్గొంటారు. అనంతరం తిరిగి సాయంత్రం 5.00 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 5.10 గంటలకు గన్నవరం తిరుగు ప్రయాణం అవుతారు. కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి రామారావు, ఏర్పోర్టు డైరెక్టర్ రాజ్ కిషోర్, ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశేఖర రెడ్డి, డిప్యూటీ కమాండెంట్ అంకిత్ అగర్వాల్, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, రేణిగుంట తహసిల్దారు శివప్రసాద్ పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్

జిల్లావ్యాప్తంగా ఘన నివాళి

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్, యంత్రాంగం: అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కషి మరువలేనిదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. చిత్తూరు నగరంలోని దర్గా సర్కిల్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయనతో పాటు చిత్తూరు అర్‌డిఓ రేణుక నివాళులు అర్పించిన వారిలో వున్నారు. ఈ సందర్భంగా మీడియా వారితో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ కషిని రాజ్యాంగ నిర్మాణంలో మరువలేనిదని, ఆయన సేవల ప్రతి ఫలాలను అనుభవిస్తున్నా మన్నారు. ఆయన చేసిన ప్రతిపాదనల వల్ల రాజ్యాంగం లో అన్నివర్గాల వారికి సముచిత స్థానం దక్కిందన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళ్ళు అర్పిస్తున్న జేసి వెంకటేశ్వర్లు

బైరెడ్డిపల్లి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66 వర్ధంతి సందర్భంగా బైరెడ్డిపల్లి నాలుగు రోడ్ల వద్ద అంబేద్కర్ యూత్ యువసేన ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. స్వీట్లు పంచిపెట్టారు. వి.కోట: భారతరత్న బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండల ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఆయన కాంస్య విగ్రహానికి ఎంపీపీ యువరాజ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ బాలు గురునాథ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. సమసమాజ స్థాపనే ధ్యేయంగా నిరంతరం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. గుడిపల్లి: గుడిపల్లి మండల కేంద్రంలో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి చిత్రపటానికి నివాళు లర్పించారు. నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆరాధ్య దైవమని తెలిపారు. వెదురుకుప్పం: వెదురుకుప్పంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సోమల: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాల, అన్నెమ్మగారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధ్యాపకులు ఘన నివాళి అర్పించారు.

వికోటలో..

బంగారుపాళ్యం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచ దేశాలలోనే ఆదర్శనీయులని.. పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. మంగళవారం నాలుగు రోడ్ల కూడలి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఆయన చిత్రపటానిన జడ్పీటీసీ సోమశేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భవిత పాఠశాల పిల్లలకు ఎంపీటీసీ హేమచంద్ర ఆధ్వర్యంలో పలకలు, అట్టలు, పుస్తకాలు, స్వీట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. గంగవరం: అంబేద్కర్ భవనంలో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అలాగే కల్లుపల్లి, గంగవరం కస్తూరిబా పాఠశాలలో పిల్లలకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఎస్ఆర్‌పురం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ జీవించాలని నాయకులు కుప్పయ్య, రాజేంద్ర అన్నారు. మంగళవారం మండల అభివద్ధి కార్యాలయం వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ్యంలో డాక్టర బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యావేత్త డాక్టర్ రఘునాథ్, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ధనంజయ, కుల సంఘాల నాయకులు బంగారు నారాయణస్వామి, ఓబులేషు, నూరేషా, వెంకటేష్, మీనాక్షి, రాజన్న, ముజీబ్, మహ్మదలీ, నూరుళ్ళా, మస్తాన్, బావాజాన్, వెంకట రమణ, గిరిబాబు, రాజేంద్ర నాయుని, ఖాజాపీర్, బావాజీ, సయ్యద్ బాషా, పి.వి.రమణ, కె.కష్ణయ్య పాల్గొన్నారు. యాదమరి: భారతరత్న బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంపీపీ సురేష్ బాబు, మాజీ జెడ్పీటీసీ మనోహర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన

ప్రజాశక్తి - రామకుప్పం: మండల కేంద్రంలోని శివాజీ నగర్ వద్దనున్న ఉయ్యాలవాడ, అంబేద్కర్ విగ్రహాల వద్ద దళితులు ఆందోళన చేపట్టారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి దళితులు పూలమాలలు వేసి పూజలు నిర్వహించాలని ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు, దళితులకు మధ్య తోపులాట చోటు చేసుకోగా... గుర్తుతెలియని వ్యక్తులు ఓ ద్విచక్ర వాహనానికి నిప్పు అంటించారు. మధ్యాహ్నం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. సాయంత్రం విగ్రహాల కూడలి వద్ద వంటావార్పు చేసుకుంటూ దళితులు రోడ్డుపైనే బఠాయించి జై భీమ్ అంటూ నినాదాలు కొనసాగించారు. కుప్పం సీఐ రియాజ్ అహ్మద్, రామకుప్పం ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి, సర్కిల్ లోని పలువురు పోలీసులు, అధికారులు విగ్రహాల వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు.

భూ సేకరణకు సహకరించండి : జేసీ

భూ సేకరణపై రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల స్థలాలను కేటాయించడానికి ప్రభు త్వం ముందుకొచ్చిందని, ఇందుకు సంబంధించి చిత్తూరు పరిసరాల్లో, పూతలపట్టు సమీపంలో భూ సేకరణ చేయాలని నిర్ణయించిందనిఅందరూ సహక రించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ తన కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు నగరం సమీపంలో ఉన్న కోడిగుట్టపల్లి వద్ద 35 ఎకరాలు చుడ (చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అధ్వర్యంలో సమీపంలోని వడ్డేపల్లి వద్ద 26.3 ఎకరాలు సేకరించాలని భావించామని, ఇందుకు సంబంధించి రైతుల అభిప్రాయం తెలియజేయాలనికోరారు. చిత్తూరు సమీపంలో 63 లక్షల రూపాయలు ధరను నిర్ణయించామని, దీంతోపాటు ఇతర కట్టడాలు లేదా పైప్ లైన్లు వంటి వాటికి అదనపు పరిహారం ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా రైతుల మనోగతం తెలియజేయాలని, ఇప్పటికే క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించారన్నారు. పూతలపట్టు మండలంలోని వడ్డేపల్లి రోడ్డుకు సంబంధించి జాతీయ రహదారి పక్కనే 26.3 ఎకరాలు గుర్తించడం జరిగిందని, దీనికి సంబంధించి ల్యాండ్ పూలింగ్ విధానంలో భూ సేకరణ చేయాలని, ఒక్కో రైతుకు ఎకరాకు 8100 అడుగులు (900గజాలు) ఇవ్వడం జరుగుతుందని వివరించారు. భూములు ఇచ్చిన తర్వాత చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు అన్ని అభివద్ధి కార్యక్రమాలు ఆ స్థలంలో చేసి సంబంధిత రైతులకు రిజిస్టర్ చేసి ఇవ్వగలమని జాయింట్ కలెక్టర్ వారికి తెలిపారు. మరో వారం రోజులు పాటు ఆలోచించుకొని నిర్ణయాన్ని అధికారులకు వివరించాలని క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తారని వివరించారు. ఈ సందర్భంగా ల్యాండ్ పూలింగ్ విధానంలో భూమి ఇవ్వడం ద్వారా రైతులకు జరిగే మేలును పూతలపట్టు తహశీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో చుడ వైస్ చైర్మన్ విశ్వనాధ్, చిత్తూరు ఆర్డీవో రేణుక, పూతలపట్టు తహశీల్దార్ విజయభాస్కర్ సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతతో వ్యాధులు దూరం : కమిషనర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ : చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్, అంటువ్యాధుల బారి నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని నగర కమిషనర్ డాక్టర్ జె అరుణ చెప్పారు. నగరపాలక సంస్థ, యూనిసెఫ్, ఫోర్డ్ ఎన్జీవో ఆధ్వర్యంలో చేతుల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై కార్పొరేటర్లు, సీఆర్పీలు మంగళవారం నగరపాలక కార్యాలయంలో అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ... చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రమాదకర జబ్బులు రాకుండా నియంత్రించవచ్చన్నారు. ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలలు, డ్వాక్రా మహిళా సంఘాల సమావేశాలలో నిర్వహించడం ద్వారా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని నిర్వాహకులకు సూచించారు. ఇదే విధంగా తడి, పొడి చెత్త విధానంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, తద్వారా "స్వచ్ఛ చిత్తూరు" సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం యూనిసెఫ్ హ్యాండ్ వాష్ డే పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, దిశ ఎస్సై నాగసౌజన్య, ఎంఈ ధనలక్ష్మి, అపోలో సూపరింటెండెంట్ సుధాకర్ బాబు, డా.మోహన్, ఫోర్డ్ ఎన్జీవో ఆర్గనైజర్ లలితమ్మ, గ్రేడ్స్ ఎన్జీవో శేషాద్రి, సీఎంఎం గోపి పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలపై పోరాటాలు తీవ్రతరం

జాతీయ మహాసభల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా అంగన్వాడీ యూనియన్ ప్రతినిధులు

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: అంగన్వాడీ కార్యకర్తలు, మినీ కార్యకర్తలు, సహాయకులు సమస్యలపై దేశవ్యాప్తంగా పోరాటాలు తీవ్రతరం చేయనున్నట్లు అంగన్వాడీ యూనియన్ జాతీయ మహాసభల్లో పాల్గొన్న ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రం మదురై లో నాలుగు రోజుల పాటు జరుగుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండీ యూనియన్ ప్రతినిధులకు జిల్లా నాయకులు వాణిశ్రీ, ఎస్. షకిలా నాయకత్వం వహించారు. నాలుగు రోజుల పాటు దేశ వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు ఎదుర్కొన్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్ దారుణ హత్య

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఆటో డ్రైవర్ దారుణ హత్యకు గురైన సంఘటన మంగళవారం చిత్తూరు నగర శివారు ప్రాంతమైన సీతం ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు ... మతుడు బాలాజీ కాలనీ అంబేద్కర్ నగర్‌కు చెందిన అన్నామలై కుమారుడు వడివేలుగా గుర్తించారు. మంగళవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి హత్య చేసి ఉంటాడని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా ఆటో డ్రైవర్ వడివేలుగా నిర్ధారించారు. సోమవారం సాయంత్రం ఇంటి నుండి ఆటోలో బయల్దేరిన వడివేలు మంగళవారం ఉదయం 7 గంటలకు శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

హోంగార్డ్ సేవలు ప్రశంసనీయం: ఎస్‌పి

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

హోంగార్డుల ఆవిర్భవ దినోత్సవం కార్యక్రమంను పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్ పి రిశాంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్ ను పరిశీలించి హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటిలలో విజేతలైన వారికి, విధుల్లో ప్రతిభ కనబరచిన హెూంగార్డ్ లకు సర్టిఫికెట్స్, మొమెంటోలు బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ దేశంలో హెూం గార్డ్ వ్యవస్థ 1946 సంవత్సరంలోనే ప్రారంభం అయ్యిందని, ఆ తర్వాత 1963 వ సంవత్సరంలో డిసెంబర్ 6 వ తేదీన ఈ వ్యవస్థ బాధ్యతాయుతమైన పౌరులు సమాజానికి స్వచ్ఛంద సేవ చేయుటకు పురుడు పోసుకుందని తెలిపారు. హెూంగార్డ్స్ ప్రజలకి పోలీసులకి వారధులుగా పని చేయాలని తెలిపారు. పోలీసులతో పాటు ఏమాత్రం తీసిపోని విధంగా హెూంగార్డులు సేవలు అందిస్తుండటం అభినందనీయ మన్నారు. పోలీసుశాఖ క్రమశిక్షణకు మారుపేరని... నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్ఠను పెంచేలా విధులు కొనసాగాలన్నారు. చిత్తూరు జిల్లాలో శాంతి భద్రతల కోసం 661 మంది హెూంగార్డ్స్ విధులను నిర్వహిస్తున్నారని, వీరితో పాటు 227 హెూంగార్డ్స్ వివిధ విభాగాల నందు డెప్యుటేషన్ పనిమీద చేస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లా నందు హెూంగార్డ్స్ బెనిఫిట్ ఫండ్ ను ఏర్పరచి ఆ ఫండ్ సహాయంతో ఎవరైనా హెూంగార్డ్స్ గాయపడితే రూ 30వేలు, మరణిస్తే తక్షణ సహాయంగా రూ 4 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రిటైర్ అయ్యే సందర్భంలో నాలుగు లక్షల రూపాయలను కానుకగా ఇచ్చి సత్కరిస్తామన్నారు. ఈ మధ్య కాలంలో అనారోగ్యం కారణంగా హెూం గార్డ్స్ మరణించారన్నారు. అందువలన ప్రస్తుతం హెూం గార్డ్ యూనిట్ నందు 249 మంది 40 సంవత్సరాల పై బడిన వారు ఉన్నారని, వీరికి త్వరలో మెడికల్ టెస్ట్ లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో చనిపోయిన ఇద్దరికి సంబంధించి వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున అందించారు. వైద్య సేవ కింద 661 మందికి గాను 639 మందికి హెల్త్ కార్డ్స్ అందించారు.

హోంగార్డ్ ఆవిర్భావ దినోత్సవ సభలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి

కవాతు నిర్వహిస్తున్న హోంగార్డ్‌లు

వైసీపీ ప్రభుత్వంలో కనిపించని అభివృద్ధి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు దాటినా అభివద్ధి కనిపించలేదని.. రాష్ట్రంలో అస్తవ్యస్తమైన పాలన జగన్మోహన్‌రెడ్డి సాగిస్తున్నారని మాజీ మంత్రి ఎన్.అమర్నాథరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శంకర్రాయల పేట పంచాయతీలో 'ఇదేమి ఖర్మ.. ఈ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు చర్చించకుండా ప్రభుత్వంలో ఉన్న మంత్రు లంతా చంద్రబాబునాయుడును విమర్శించ డానికి క్యాబినెట్ కమిటీలు, అసెంబ్లీ సమా వేశాలు నిర్వహిస్తున్నారన్నారు. వైసీపీ నాయ కులు చెప్పుకోవడానికి రాష్ట్రంలో ఓ అభివద్ధి కార్యక్రమాన్ని చేపట్టారా..? మంత్రులు, వైకాపా నాయకులు దాడులకు పాల్పడుతూ ప్రజల నుంచి దోచుకుంటున్నారని.. రోడ్డు పైకి వచ్చి మాట్లాడితే అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారన్నారు. వైకాపా సానుభూతిపరులు సర్పంచులుగా గెలిచిన గ్రామాల్లో లైట్లు వేయలేని పరిస్థితి వచ్చిందని..ఈ ప్రభుత్వంలో ఎందుకీ ఖర్మ అని అంటున్నారని, రాష్ట్రానికి రాజధాని పేరు చెప్పుకోలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు ఉన్నారని వాపోయారు. ఒక రాజధాని నిర్మించలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు అంటూ ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ఉద్యోగులకు ఒకటో తేదీకి జీతం ఇచ్చే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదని, టీడీపీ ప్రభుత్వంలో వెనుకబడిన వర్గాలకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా కషి చేశామన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీని సాగనంపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని.. త్వరలో వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారని తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నందకుమార్, నాయకులు చలపతి, సుధాకర్ రెడ్డి, కష్ణారెడ్డి, ముబారక్ మండల తెలుగు యువత అధ్యక్షులు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. రామకుప్పం: మండల పరిధిలోని ఉనిసిగానిపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం 'ఇదేమి ఖర్మ.. ఈరాష్ట్రానికి' కార్యక్రమాన్ని స్థానిక తెదేపా నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాల ద్వారా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. యూనిట్ ఇన్‌ఛార్జి రామ్మూర్తి, కుప్పం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శంకర్ చలం, మాజీ సర్పంచ్ జై శంకర్, పంచాయతీ ముఖ్య నేతలు మానేష్, కష్ణారెడ్డి ,షణ్ముగం, సుభాష్, గోపి, మునియప్ప తదితరులు పాల్గొన్నారు.

రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: జనసేన నాయకులు రామచంద్రయాదవ్ ఇంటిపై అధికారి పార్టీ కార్యకర్తలు, మంత్రి అనుచరులు దాడి చేయడం హేయమైన చర్యగా యాదవ సంఘం నేతలు అభివర్ణించారు. రాజకీయంగా ఎదుర్కోవాలని ఇలాంటి చర్యలకు అధికార పార్టీ పాల్పడటం సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందన్నారు. ఓ బిసి నేత రాజకీయంగా ఎదుదలను ఓర్వలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదవ సంఘం నాయకులు రామచంద్రయాదవ్ ఇంటిపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో చిట్టిబాబు, నరేష్‌యాదవ్‌లతో పాటు పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు అమర సైనికుల దినోత్సవం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: భారత సైన్యంలో మాతభూమికై విశిష్ట సేవలను అందించి వారి జీవితాలను త్యాగం చేసిన వీర జవానుల స్మరణ కోసమే త్రి సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహించబడుతుందని జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. జాయింట్ కలెక్టర్ మంగళవారం మధ్యాహ్నం తన కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ రాజశేఖర్‌తో కలిసి సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది డిసెంబరు 07న సాయుధ దళాల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి విజయ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ మృతుల కుటుంబాలకు చేయూత: ఎస్‌పి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు కుటుంబాలను ఆదుకోనున్నట్లు జిల్లా ఎస్‌పి రిషాంత్‌రెడ్డి తెలిపారు. ఇటీవల మృతి చెందిన అంబేద్కర్, గురుమూర్తి కుటుంబ సభ్యులను ఇన్స్యూరెన్స్ 20 లక్షల 65వేల రూపాయలను మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుల కుటుంబాలకు పోలీసుశాఖ అండగా ఉంటుందని తెలిపారు.

వాహనంతో సహా కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-సోమల: ముందస్తు సమాచారం మేరకు పెద్దఉప్పరపల్లె బస్టాండు సమీపంలో తనిఖీలు నిర్వహించగా కర్ణాటక రిజిస్ట్రేషన్ నంబరు కలిగిన స్కార్పియో వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోవడంతో పోలీసులు రూ.2 లక్షల విలువైన కర్ణాటక మద్యాన్ని వాహనతోపాటు స్వాధీనం చేసుకున్నారు. చౌడేపల్లి రూరల్ సీఐ మధుసూదనరెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై లక్ష్మీకాంత్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. కేసు నమోదు చేశారు.

పోలీసులపై ఆరోపణలు చేయడం తగదు

ప్రజాశక్తి-పుంగనూరు: పుంగనూరులోని టీడీపీ నాయకుడు రామ చంద్ర యాదవ్ ఇంటిపై వైసీపీ నాయకులు దాడి చేయడం పోలీసులు అలసత్వం కారణంగానే జరిగిందని ఆరోపణలు చేయడం సరైంది కాదని.. తమకు సమాచారం అందిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లామని పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి అన్నారు. పుంగనూరు అర్బన్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లలో మాట్లా డారు. పుంగనూరుకు చెందిన రామచంద్ర యాదవ్ సదుం మండల కేంద్రంలో రైతుభేరి సభ ఏర్పాటు చేయాలని నవంబర్‌లో పోలీసులను సంప్రదించారని..

పోలీస్ 30 యాక్ట్ అమల్లో ఉన్నందున అనుమతి ఇవ్వడం కుదరదని తెలిపామన్నారు. డిసెంబర్ 4న ఏర్పాటు చేసుకున్నందుకు హైకోర్టు అనుమతులు కోరారు. సదుం బస్టాండులో సభకు అనుమతులు ఇవ్వడం జరగదని.. తాము పిటిషన్ వేయడం జరిగిందన్నారు. అనంతరం రైతుభేరి సభ నిర్వహణకు అనుమతులు వచ్చినట్లు తెలిపారు. అయితే సభను ఎక్కడ నిర్వహించుకుంటారో తెలపాలని రామ చంద్ర యాదవ్‌ను కోరడంతో సదుం సమీపంలోని కావమ్మ గుడి ఆవరణలో నిర్వహిస్తామని తెలిపారన్నారు. ఎండోమెంట్, రెవెన్యూ అధికారుల అనుమతులు ఉండాలని.. లేకుంటే సభ నిర్వహించడం జరగదని చెప్పామన్నారు. అదేరోజు సాయంత్రం రైతు బేరి సభను నిర్వహిస్తామని వాట్సప్ ద్వారా మెసేజ్‌ను మీడియాకు విడుదల చేశారు. దీంతో అనుమతులు లేవని.. ఆదివారం ఉదయం ఎస్సై మోహన్ రామచంద్రయాదవ్‌కు నోటీసులు అందించారు. రైతు భేరి సభకు బయలుదేరుతున్నారని తెలపడంతో సిబ్బందిచే ఇంటి వద్ద హౌస్ అరెస్ట్ చేశామన్నారు. అయితే మూడు గంటల సమయంలో సదుంకు బయలుదేరి తీరుతానని.. అతని వాహనంతో పాటు బయటనుంచి వచ్చిన 150 మంది వ్యక్తులు కలిసి ప్రయత్నించగా తాము అడ్డుకున్నా మన్నారు. బయలు దేరేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుపడ్డారని.. సాయంత్రం పోలీసులు అక్కడి నుంచి నిష్క్రమించగా రామచంద్రయాదవ్ అతని అనుచరులతో కలిసి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వరకు వచ్చి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మంత్రి రామచంద్రారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వైసీపీలో కొందరు ఇంటిపై దాడి చేశారన్నారు. విషయాన్ని పోలీసులకు తెలిపిన 20 నిమిషాల్లో సంఘటనా స్థలానికి చేరుకున్నామని.. అక్కడ ఉన్న వారిని చెదరగొట్టడం జరిగిందన్నారు. పుంగనూరు రూరల్ సీఐ మధుసూదన్‌రెడ్డి చౌడేపల్లి నుంచి 15 నిమిషాల్లో సంఘటనా స్థలానికి చేరుకుని అల్లరి మూక లను తరిమికొట్టారని తెలిపారు. అయితే రామచంద్ర యాదవ్ పోలీసుల సమక్షంలో దాడులు జరిగాయని ఆరోపించడం సమంజసం కాదని.. చట్టం ముందు అందరూ సమానులే అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని ఆరోపించడం పద్ధతి కాదన్నారు. రాత్రి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పుంగనూరు అర్బన్ రూరల్ సీఐలు గంగిరెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే సోమల అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతిఒక్కరూ నిరంతరం పనిచేయాలని.. అందరి సమష్టి కృషితోనే సోమల మండలాభివృద్ధి అన్ని విధాలా జరుగుతుందని ఎంపీపీ ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను సర్పంచులు, ఎంపీటీసీలు స్పందించి వెంటనే పరిష్కారం చూపాలన్నారు. సచివాలయానికి వచ్చే సమస్యలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. ప్రధానంగా గ్రామాల్లో పారిశు ద్యంపై ప్రత్యేక దష్టి సారించాలని.. చెత్తతో సంపద తయారీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు సర్పంచులు పర్యవేక్షించాలని సూచించారు. బాల్యవివాహాలు చేయరాదని.. మహిళలపై వేధింపులు మానుకోవాలని, మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయన్నారు. ఏవో సుధాకర్‌కుమార్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని.. సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. ఎంఈవో కేశవపిళ్లై మాట్లాడుతుండగా పొదలకుంటపల్లె ఎంపీటీసీ నాగభూషణంరెడ్డి తమ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల కు తగిన ఉపాధ్యాయులు లేరని నిలదీశారు. ట్రాన్స్కో ఏఈ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో విద్యుత్తు స్తంభాల ఏర్పాటు పూర్తికావస్తోందని.. నూతన విద్యుత్తు ఉపకేంద్రాల నిర్మాణం కోసం స్థలాల ఎంపిక పనులు ప్రారంభించామని చెప్పారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, గహ నిర్మాణ శాఖ, నీటిపారుదల, అంగన్‌వాడీ, అటవీ శాఖ, రోడ్డు భవనాలు, పోలీసు శాఖలు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు నాటుసారా, కర్ణాటక మధ్యాన్ని పూర్తిస్థాయిలో అరికట్టాలని సభ్యులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజు, తహసీల్దార్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రభాకర్, ఈవోపీఆర్డీ గఫూర్ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, సర్పంచులు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌పై అవగాహన పెంచాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఫ్యామిలీ డాక్టర్‌పై అవగాహన పెంచాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. మంగళవారం తుంబకుప్పం ప్రాథమిక వైద్యాధికారి లోహిత్ చంగల్‌రాయలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో రికార్డులు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. గ్రామాల్లో జాతీయ వ్యాధినిరోధక టీకాలు, మలేరియా, డెంగ్యూ వంటి వాటిపై ఆశ కార్యకర్తలు అవగాహన కల్పించాలని.. క్షేత్రస్థాయిలోఆశ కార్యకర్తలదే కీలక బాధ్యతన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో రమేష్‌రెడ్డి, మహిళా వైద్యాధికారి శిరీష, వైద్య సిబ్బంది వాణ షమీమ, బహస్పతి, హరికష్ణ, సుమతి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీబీ బాధితులకు పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి-పలమనేరు: టీబీ వ్యాధితో బాధపడుతున్న వారికి పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు సీతారామయ్య, నరసింహులుశెట్టి మాట్లాడుతూ టీబీ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద రోగులకు వైద్యంతోపాటు పోషకాహారం చాలా ముఖ్యమన్నారు. ఆరునెలల పాటు నెలకోసారి కందిపప్పు, గోధుమ పిండి, శనగలు, రాగిపిండి, నూనె, సెనగ గింజలు, కోడి గుడ్లు తదితర పోషకాహారం అందజేసే కార్యక్రమం చేపట్టామని.. వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఆనందబాబు, డాక్టర్ మల్లిఖార్జున రెడ్డి, పీపీఎస్ కార్యదర్శి నరసింహులు, వైద్య శాఖ సిబ్బంది రమేష్‌బాబు, జగదీశ్వరి, పీపీఎ సభ్యులు విజయకుమార్‌రెడ్డి, దేవా, దొరస్వామి, నారాయణ, ధవనముని, పొన్ముడి పాల్గొన్నారు.

వర్మీకంపోస్టు ఎరువు తయారు చేయాలి

ప్రజాశక్తి-రొంపిచెర్ల: గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది సేకరించిన చెత్తను వర్మీ కంపోస్టు ఎరువుగా తయారు చేయాలని ఎంపీడీవో రాజేంద్ర అన్నారు. ఆయన మంగళవారం రొంపిచెర్ల పంచాయతీకి చెందిన డంపింగ్ యార్డు ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సేకరించిన పొడి, తడి చెత్తను వేరువేరుగా వేయాలన్నారు. చెత్తను వర్మీ కంపోస్టు ఎరువుగా తయారు చేసి రైతులకు విక్రయించాలన్నారు. క్రమం తప్పకుండా మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే జలజీవన్ మిషన్ (జేజేయం) పథకం కింద ప్రతిఇంటికీ తాగునీటి సరఫరా చేపట్టినట్లు క్యూసీ థర్డ్ పార్టీ ప్రతినిధి షేక్ షారూఖ్ అన్నారు. మంగళవారం జేజేఎం పనులను షారుక్ బందం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మంచినీటి కొళాయి ఏర్పాటుచేయాలన్న సంకల్పంతో జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మండలంలో మొత్తం 83 పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోగిలేరు గ్రామ పంచాయతీ పరిధిలోని చీకలదిన్నెపల్లి, పొట్టగానిపల్లి, బసవరాజుకండ్రిగ, గుడ్లంవారిపల్లిలో జలజీవన్ మిషన్ నిధులతో చేపట్టిన పైపులైన్, కొళాయిలను, పంపుసెట్, మోటార్, ప్యానల్ బోర్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అలాగే మొత్తుకోలు గ్రామ పంచాయతీలో చేపట్టిన పనులను పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నందకుమార్, సర్పంచులు రమేష్ బాబు, భార్గవ్, ఎంపీటీసీ పరందామ, నాయకులు శివశంకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో బొజ్జల సుధీర్

ప్రజాశక్తి- తొట్టంబేడు : పెద్ద కనపర్తి పంచాయతీలో ఇదేం కర్మ కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. తొట్టంబేడు మండలం పెద్ద కనపర్తి పంచాయతీ చిన్న కనపర్తి గ్రామం లో తమ గ్రామానికి వర్షం వస్తే పంటపొలాల పై నీరు ప్రవహించి వరి పైరు నీట మునిగి నష్టం వాటిల్లుతుందన్నారు. పంటలు నష్ట పోయిన రైతులను పట్టించుకునే నాదుడేలేడని తమ పంచాయతీ పరిధిలో యేరులో ఇసుక వున్న తాము ఇల్లు కట్టుకోవలన ఇసుక తీసుకోలేని పరిస్థితిని వాపోయారు. వై సి పి గుండాలు రాత్రనక పగలనక ఏదేచ్చగా టిపర్లతో, ట్రాక్టర్లతో ఇసుక దందా చేస్తున్నారు. నాయకులపై గ్రామస్థులు అటు రెవెన్యూవారికి, పోలీసులకు, సచివాలయ సిబందికి తెలియజేసిన నిమ్మకు నీరేతినట్టు వ్యవహరించడం ఎంతవరకు సమాంజసం అన్నారు. అవినీతి గురించి ప్రశ్నిస్తే రేషన్ కార్డులు తొలగించడం, పింఛన్ లు తీసివేయడం హౌసింగ్ బిల్లులు ఇవ్వకపోవడం ఇదేం కర్మ అని సుధీర్ రెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేస్తూ గత దివంగత నేత మాజీ మంత్రివర్యులు గోపాలకృష్ణారెడ్డి సహాయ సహకారాలతో సిమెంట్ రోడ్డులు హౌసింగ్ కాలనీలు స్కూల్ బిల్డింగ్ లు వాటర్ ట్యాంకులు ఏడు కోట్ల రూపాయలు తో బ్రిడ్జి నిర్మాణము తెలుగుదేశం హయాంలోనే జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, చెరుకూరి చిన్ని నాయుడు, శంకర్ నాయుడు,మాజీ సర్పంచ్ దాసరి చలపతి, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, చెంగల్రాయలు నాయుడు, ప్రేమ్ కుమార్, కృష్ణమానాయుడు, భాను, భాస్కర్,పవన్ ,బాలాజీ రెడ్డి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ మహాసభకు వైసీపీ నాయకులు

వికోటలో...

ప్రజాశక్తి-వి.కోట: వి.కోట మండలానికి చెందిన బీసీ నాయకులు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో బుధవారం నిర్వహించనున్న బీసీ గర్జనకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. స్థానిక అంబేడ్కర్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు సముచిత స్థానం లభించిందని తెలిపారు.

గుడిపల్లి: గుడిపల్లి మండలం వైసీపీ నాయకులు, కార్యకర్తలు విజయ వాడలో బుధవారం జరుగనున్న బీసీ గర్జన కార్యక్రమానికి మంగళవారం చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించి బస్సు లో బయలుదేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కష్ణమూర్తి, మండల కో కన్వీనర్ రామ్మూర్తి, సర్పంచ్ చంద్రాయన్, సింగిల్‌విండో ఛైర్మన్ కష్ణమూర్తి, ఎంపీటీసీలు ఈశ్వర్, వెంకటేశ, చరణ్, సుబ్బు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: విజయవాడలో బుధవారం జరుగనున్న బీసీ సభకు బంగారుపాళ్యం మండలంలోని బీసీలు బయలుదేరి వెళ్లారు. బస్సును వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలేశ్వర, కోఆప్షన్ మెంబర్ ఫిరోజ్ అహ్మద్, మాజీ సర్పంచ్ దొరస్వామి, చంద్రయ్య, పలువురు బీసీలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలానికి చెందిన బీసీ నాయకులు విజయవాడలో బుధవారం నిర్వహించనున్న బీసీ గర్జనకు భారీ ఎత్తున తరలి వెళ్లారు. మండల బీసీసెల్ అధ్యక్షులు కోట వెంకటరమణ, బీసీ నాయకులు బయలుదేరి వెళ్లారు.

ఎస్ఆర్‌పురం: వైసీపీ పరిపాలనలోనే బీసీల అభివద్ధి సాధ్యమని జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, మండల బీసీ సంఘ అధ్యక్షుడు కుమార్ అన్నారు .మంగళవారం సాయంత్రం ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన బీసీ నాయకులు విజయవాడలో జరిగే బీసీ గర్జనకు బస్సులలో బయలుదేరారు. నాయకులు కుమార్, శెట్టి బాలకష్ణ యాదవ్, కోటిరెడ్డి, బాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురంలో..

నూతన గృహప్రవేశానికి మండల నాయకులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని పాలకొల్లు పంచాయతీ పరిధిలోని మూగనపల్లి గ్రామంలో మండల వైస్ ఎంపీపీ నారాయణస్వామి నూతన గృహప్రవేశం చేశారు. .కార్యక్రమానికి మండల జడ్పీటీసీ కేశవులు, ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, బైరెడ్డిపల్లి సర్పంచ్ వెంకటేష్, సర్పంచ్ రమణారెడ్డి, బైరెడ్డిపల్లి తబ్రోజ్ , జంగాల అగ్రహారం బాలకష్ణ తదితరులు హాజరయ్యారు.

తిరువణ్ణామలైకు బంగారుపాళ్యం భక్తులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కార్తీక దీపోత్సవానికి తగ్గువారిపల్లి సర్పంచ్ వాణిప్రియ పురంధర్ మంగళవారం పంచాయతీకి చెందిన సుమారు 200 మంది భక్తులను తమిళనాడులోని తిరువణ్ణామళై ఆలయానికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హేమచంద్ర, మండల వైసీపీ ప్రధాన కార్య దర్శి రఘుపతిరాజు, జిల్లా సేవ అధ్యక్షులు కిషోర్‌రెడ్డి, నాయకులు శేఖర్ బాబు, హింధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కష్ణమూర్తి కుమారుడు శైలేష్ చక్రవర్తికి సోమవారం పుట్టినరోజు వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచ్ రమణారెడ్డి, చక్రవర్తిరెడ్డి, వీనస్, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, గ్రామసులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలలో నాణ్యత పాటించాలి

గృహాలను తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : పట్టణంలోని ఇళ్ల నిర్మాణాలను తనిఖీ చేసి, వాటి నిర్మాణంలో నాణ్యతను పాటించాలని, ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణయించిన సమయంలోగా వారి గృహప్రవేశాలకు కృషి చేయాలని కమిషనర్ కేఎల్ఎంఎన్ రెడ్డి వార్డు కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పక్కా గృహాలను పట్టణంలోని పురపాలక సంఘంలో తనిఖీ చేపట్టారు. అలాగే ప్రధాన రహదారిలో గల బస్ షెల్టర్ నిర్మాణాన్ని పర్యవేక్షించి, ప్రజలు వేచి ఉండుటకు సౌలభ్యంగా ఉండేలా నిర్మాణం చేపట్టాలని గుత్తేదారులకు తగు సూచనలు జారీ చేశారు. పురపాలక సంఘం పారిశుధ్య మెరుగుకు అవసరమగు ట్రాక్టర్ల మరమ్మతులను పరిశీలించారు. వై.యస్.ఆర్ ఉద్యాన వనంలోని జిమ్, చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటస్థలంలో మరికొన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చారు. అదేవిధంగా వాకర్స్ నడిచే ట్రాక్‌ను మరమ్మతులు చేయించారు. రేపటి నుండి పార్క్ ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. పార్కును ప్రతి ఒక్కరు ప్రజాఆస్తిగా భావించి వినియోగించుకొని సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

మండల మీట్‌లో ప్రసంగిస్తున్న ఎంపీపీ మునివేలమ్మ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మండలంలోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతిఒక్కరూ నిరంతరం పనిచేయాలని, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాల్సిన బాధ్యత నాయకులతో పాటు అధికారులకు ఉందని ఎంపీపీ మునివేలు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన సాధారణ మండల మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను సర్పంచులు, ఎంపీటీసీలు స్పందించి వెంటనే పరిష్కారం చూపాలన్నారు. పశువులు లంపీ వంటి వ్యాధులతో బాధపడుతున్నాయని.. పశు వైద్యాధికారులు గ్రామాల్లో వ్యాక్సినేషన్ ప్రక్రియను చేపట్టాలన్నారు. జెడ్పీటీసీ దీప మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే సమస్యలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. ఎంపీడీవో ఇందిరమ్మ మాట్లాడుతూ ప్రధానంగా గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని.. చెత్తతో సంపద తయారీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు సర్పంచులు పర్య వేక్షించాలని సూచించారు. సీడీపీవో పద్మజ మాట్లాడుతూ మహిళల చట్టాలను వివరించారు. బాల్యవివాహాలు చేయరాదని.. మహిళలపై వేధింపులు మాను కోవాలని, మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయన్నారు. సమావేశం అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో తిరుమలరాజు, ఏవో కోదండయ్య, వైద్యాధికారులు, సర్పంచులు. వైఎస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జయప్రకాష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: టీడీపీ మండలాధ్యక్షుడు జయప్రకాష్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మొగిలి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కోసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ జయచంద్రనాయుడు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు హేమచంద్ర, మండల నాయకులు లోకనాథంనాయుడు, రాధాకష్ణనాయుడు, రమేష్ బాబు, జనార్దన్ గౌడ్, నాగరాజు గౌడ్, పలువురు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో నిర్మాణాల తనిఖీ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని పెద్దకాల పంచాయతీ కనికలమ్మ కాలనీలో కొత్తగా జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో శ్రీదేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుంచి ఇంటి నిర్మాణ బిల్లులు వస్తున్నాయా.. లేదా ఆరా తీశారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి రాజా , ఇంజినీరింగ్ అసిస్టెంట్ వాణి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు నిధుల్లేని నామినేటెడ్ పదవులా..?

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: బీసీ కులాలకు నిధులు లేని నామినేటెడ్ పోస్టులను వైసీపీ ప్రభుత్వం కేటాయించినా లాభం లేదని నియోజకవర్గ టీడీపీ బీసీసెల్ అధ్యక్షుడు మేళం రవియాదవ్, మండల టిడిపి బీసీసెల్ అధ్యక్షుడు జ్యోతియాదవ్ విమర్శించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నేతలతో కలిసి మంగళవారం తహసీల్దారు ఇన్బనాదన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో వివిధ వర్గాల బీసీ కులాల వారికి ఆదరణ పథకంతో పనిముట్లు అందజేసి వారి ఆదాయ మార్గానికి నాంది పలికారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీ కార్పొరేషన్ నుంచి వివిధ పథకాల ద్వారా రుణం పొందేందుకు వీలు లేకుండా చేసి, ఆ నిధులు ఇతర పనులకు మళ్లించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీసీ కులాలు రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్నా వైసీపీ ప్రభుత్వం కారణంగా బీసీలకు ఒరిగిందేమీ లేదని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నేతలు స్వామిదాస్, చెంగల్రాయయాదవ్, లోకనాథ్‌రెడ్డి, దేవసుందరం, జ్యోతిరెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, గిరిబాబురెడ్డి, కిషన్‌చంద్, సంధాని , మునీర్‌బాషా, ఇర్ఫాన్, జీవరత్నం, రాధాకష్ణ యాదవ్, రుక్కు బాబు , శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం: జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం లో జరిగే అన్యాయాలు, అక్రమాలు, దాడులు, అక్రమ రవాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని..రాబోయే ఎన్నికల్లో వైసీపీని ఓడించాలని జనసేన జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం శ్రీరంగరాజపురం మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గస్థాయి కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వంలో అక్రమసారా, ఎర్రచందనం, ఇసుక దందాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. పుంగనూరులో జనసేన నాయకునిపై దాడిని ఖండించారు. చిన్నతయ్యూరుకు చెందిన మాజీ సర్పంచ్ దొరస్వామి కుమారుడు మోహన్ పసుపులేటి సమక్షంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు.కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కష్ణయ్య, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ పొన్నా యుగంధర్, జిల్లా కార్యదర్శి భాను ప్రకాష్, ఎస్ఆర్ పురం మండల అధ్యక్షుడు చిరంజీవి ,పెనుమూరు మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్వేటినగరం మండల అధ్యక్షుడు శోభన్ బాబు, పాలసముద్రం మండల అధ్యక్షుడు సతీష్ , గంగాధర్ నెల్లూరు మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి, వెదురుకుప్పం మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం, జిల్లా నాయకులు భానుచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్తీకదీపం సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కార్తీకదీపం సందర్భంగా తిరుపతి నగర పరిధిలోని కపిలేశ్వర స్వామి ఆలయం వద్ద శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. దాతల సహాయముతో పర్వదినాలలో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకాచారి సురేష్ బాబు, కోలా లక్ష్మీపతి, శేఖర్, దినేష్ రెడ్డి, హనుమంతు, టి.వెంకటకుమార్, లక్ష్మీనారాయణ, మునికుమార్, అర్జున్, జి.కుమార్, శాంభవి, నక్షత్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం

గడపగడపకు గూడూరు ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కోట: ప్రజా సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని గూడూరు వైసీపీ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని నార్త్ గిరిజన కాలనీ, దళితవాడలోని పలు వీధుల్లో గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు రోడ్డు సమస్యలు, పక్కా గృహాలు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే రోడ్డు సమస్యలు, పక్కా గృహాలు, తదితర లాంటి సమస్యలను పరిష్కరించడానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఎరటపల్లి మధుసూదన్ రావు, మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి, కోట బిట్ 2 ఎంపిటిసి అభ్యర్థి షేక్ మొబిన్ భాష, చెందోడు వైసిపి యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, నరమాల వెంకట రమణయ్య, తహశీల్దార్ పద్మావతి, ఎంపీడీవో భవాని, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని అందజేయాలి

ప్రజాశక్తి- కోట: ప్రభుత్వం అందించబడే జగనన్న గోరుముద్ద ఆహారంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎంఈఓ వెంకట సునీల్, వైయస్సార్ క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌లు అన్నారు. మంగళవారం కోట మండలంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న సమయంలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అందజేస్తున్న జగనన్న గోరుముద్దను క్షుణ్ణంగా పరిశీలించారు.

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No. 163 of 2022
O.S.No. 534 of 2016
Between:
C.Subramanyam (died) and others ...Petitioners/Plaintiff
And :
Govindudu(died) and others ...Respondents/Defendants
NOTICE TO THE 3RD RESPONDENT/DEFENDANT
To
Jayamma, W/o Late Govindudu, aged about 60 years. Hindu,residing at Mordhanapalli Village,Kukkalapalli Post, Yadamari Mandal,Chittoor District
Madam, The above IA No.163 of 2022 in O.S.No.534 of 2016 filed by the Petitioners/Plaintiffs against you and the said I.A.No.163 of 2022 was posted to **30-12-2022** for your apperance before the II Addl.Junior Civil Judge, Chittoor by 10-30 A.M. Hence you are hereby informed to appear either in person or through your Advocate by **10-30 A.M on 30-12-2022** failing which the matter will be decided exparte
Sd/- T.PURUSHOTHAM,
Advocate for Petitioners/ Plaintiffs

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No. 164 of 2022
O.S.No. 534 of 2016
Between:
C.Subramanyam (died) and others ...Petitioners/Plaintiff
And :
Govindudu(died) and others ...Respondents/Defendants
NOTICE TO THE 3RD RESPONDENT/DEFENDANT
To
Jayamma, W/o Late Govindudu, aged about 60 years. Hindu,residing at Mordhanapalli Village,Kukkalapalli Post, Yadamari Mandal,Chittoor District
Madam, The above IA No.164 of 2022 in O.S.No.534 of 2016 filed by the Petitioners/Plaintiffs against you and the said I.A.No.164 of 2022 was posted to **30-12-2022** for your apperance before the II Addl.Junior Civil Judge, Chittoor by 10-30 A.M. Hence you are hereby informed to appear either in person or through your Advocate by **10-30 A.M on 30-12-2022** failing which the matter will be decided exparte
Sd/- T.PURUSHOTHAM,
Advocate for Petitioners/ Plaintiffs

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No. 165 of 2022
O.S.No. 534 of 2016
Between:
C.Subramanyam (died) and others ...Petitioners/Plaintiff
And :
Govindudu(died) and others ...Respondents/Defendants
NOTICE TO THE 3RD RESPONDENT/DEFENDANT
To
Jayamma, W/o Late Govindudu, aged about 60 years. Hindu,residing at Mordhanapalli Village,Kukkalapalli Post, Yadamari Mandal,Chittoor District
Madam, The above IA No.165 of 2022 in O.S.No.534 of 2016 filed by the Petitioners/Plaintiffs against you and the said I.A.No.165 of 2022 was posted to **30-12-2022** for your apperance before the II Addl.Junior Civil Judge, Chittoor by 10-30 A.M. Hence you are hereby informed to appear either in person or through your Advocate by **10-30 A.M on 30-12-2022** failing which the matter will be decided exparte
Sd/- T.PURUSHOTHAM,
Advocate for Petitioners/ Plaintiffs

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE,CHITTOOR
G.O.P.No. 361 of 2022
(In the matter of Minor E.Anusha Sree D/o G.Ekambaram and Smt E.Aruna)
Between
1.G.Ekambaram
2.E.Aruna
E.Anusha Sree **...Petitioners/Parents and Natural Guardian**
And
Nil ..Respondents
GENERAL NOTICE
Please take general notice that the petitioners filed the above petition for alienating the petition schedule property on behalf of her daughter E.Anusha Sree. The said case stands posted to **29-12-2022** and If any body have objections they may appear at 10-30 A.M before the above said court either in person or through an Advocate, otherwise the matter will be decided exparte.
SCHEDULE
ITEM No.1 :Chittoor District-Palamaner Sub District -Peddpanjani Mandalam -Appinapalli Gram panchayat- Appinapalli Village Revenue Acccounts- Sy.No.43-1A- extent of Ac.0.35 cents in this Ac.0.02 **1/2** cents or 1092 sq. ft or 121.31 sq. yards situated withing the follwing boundaries.
East:Government colony, West: Land of G.Narayana Reddy, North: Vacant site of G.Ranga Reddy and V. Rami Reddy, South : 7 ft width sandhu veedhi,
Measurements from East-West: 26 ft or 7.924 mts, North- South : 42 ft or 12.801 mts
In this RCC building measurement East-West: 26 ft, North to South: 40 ft, With door,doorframes and top portion, electiity service
ITEM NO.2: Chittoor District- Palamaner Sub District- Gangavaram mandal- Gangavaram Revenue Accounts- 6th ward,Sai Nagar Residential Area- Sy.No.411-1A-extent of Ac.1-01 cent, Sy.No.411/2A-extent of Ac.0.21 cents Plot nos.28 and 29 situated within the following boundaries:
East: Vacant place of Dhananjaya Chetty, West: 15ft width road, North: Vacant place of Madhavi(Plot No.27),South: Vacant place of P.Muddappa.
Measurement East- West: 30 ft or 9-144mts North-South :40 ft or 12.192 mts.
Total 1200 sq.ft
Sd/- D. JANARDHAN NAIDU
Advocatefor Petitioner
Place : Chittoor, Date :06-12-2022